కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని కమలాపురంలో మనప్రభుత్వం–మనపథకాలు కార్యక్రమంలో రూ.20లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాలు, తాండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీపీఎస్ రెడ్డి, సర్పంచ్ రేపాని ఇద్దయ్య, శ్రీనునాయక్, బొడ్డు గోపాల్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, అనుపటి లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి, లోచన్‌సింగ్ పాల్గొన్నారు.


దేవరకొండ : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్


కొండమల్లేపల్లి : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

బీఆర్ఎస్‌లో చేరిక

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వేర్వేరు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుడితండా, హర్యతండాలకు చెందిన సుమారు 200మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పస్నూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ దస్రూనాయక్, కేసాని లింగారెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, నేనావత్ రాంబాబునాయక్, సర్పంచ్ నేనావత్ అంజలిరాంబాబునాయక్, ఎంపీటీసీ నేనావత్ రజిత కస్వర్‌లాల్, గంధం సురేష్, రమావత్ తులసిరాం, మధు, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, రావుల సత్యనారాయణ పాల్గొన్నారు.

దస్లీ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని ఏపూర్‌తండాకు చెందిన రమావత్ దస్లీ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఏపూర్ గ్రామంలో దస్లీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు పస్నూరి యుగేందర్‌రెడ్డి, మారుపాకుల సురేష్‌గౌడ్, కేసాని లింగారెడ్డి, సుభాష్, రమావత్ దస్రూనాయక్, టీవీఎస్. రెడ్డి, రమావత్ తులసిరాం, రమావత్ లాలు నాయక్, రమావత్ శ్రీను, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

● ఎమ్మెల్యే భాస్కర్ రావు

అడవిదేవులపల్లి : అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన పోడు భూముల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో 125మందికి భూమి హక్కు పత్రాలను అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూములకు పట్టాలకు ఇచ్చిన తన మాటను నిలుపుకున్నాడని గ్రామాలాభివృద్ధే ప్రధాన లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గఘనమైట పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, మాజీ ఎంపీపీ కూరకుల మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చిన రామయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్త మల్రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు బాబ్జాని, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, నాయకులు గురువయ్య, ముత్యాలు, సూర్యానాయక్‌లతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి : పోడు భూముల పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

ఆరోగ్య రక్షణకు నడక ఎంతో అవసరం

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతతకు, వివిధ వ్యాధుల భారి నుంచి తమ ఆరోగ్యాని కాపాడుకోవడానికి నడక ఎంతో అవసరమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అనంతరం పాదాచారులతో కలిసి తేనేటి విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, గడగోజు ఏడుకొండలు, గంటా శ్రవణ్‌రెడ్డి, మాలోతు రవీందర్, లావూరి శ్రీనునాయక్, సక్రంనాయక్, కృష్ణకాంత్, పీఈటీ వెంకటేశ్వర్లు, ఎండీ.మునీర్, కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో గణితం, సాంఘికశాస్త్రం ఆంగ్లంలో బోధించుటకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఎంపికైన వారికి నెలకు రూ.18వేల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

లాటరీ ద్వారా 'డబుల్' లబ్ధిదారుల ఎంపిక

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామంలో నిర్మించిన 20డబుల్‌బెడ్‌రూమ్‌ల లబ్ధిదారులను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పుట్టల సునీత అధ్యక్షతన లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ వెంకటేశం మాట్లాడుతూ 20డబుల్‌బెడ్ రూం ఇళ్లకుగాను మండలంలోని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా 157మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, హౌసింగ్ మేనేజర్ రామకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానికి లేఖ

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ శుక్రవారం లేఖను పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక బీసీ ప్రధాన మంత్రిగా ఉండి బీసీ గణనను చేపట్టకపోవడం దురదృష్టకరంగా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం మేలు చేసి బీసీల వ్యతిరేక పార్టీ అనే ముద్రను చేరిపవేసుకోవాలని ఆ పత్రంలో పేర్కొన్నారు.

'పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి'

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘిస్తూ నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈఓ బాలాజీ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కుర్ర సైదానాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్‌నాయక్, వీరన్న, సైదులు, శ్రీకాంత్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన కేసులో జరిమానా

నిడమనూరు : పోలీసు కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించిన కేసులో ఒక వ్యక్తి నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి స్వప్న శుక్రవారం రూ.2వేల జరిమానా లేదా రెండు నెలల జైలు శిక్షవిధించారు. 2014 సెప్టెంబర్ 26వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో త్రిపురారం పోలీస్ స్టేషన్ ఎదుట పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో వచ్చిన వాహనాన్ని ఆపగా, నన్నే ఆపుతావా అంటూ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సంద్రాల సైదులును బూతులు తిట్టాడు అనుముల జాన్‌రెడ్డి. వాహనం ఆపకుండా వెళ్లడంతో పాటు విదుల్లో ఉన్న కానిస్టేబుల్‌ను దూషించాడని కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాటి ఎస్ఐ బీసప్ప కేసు నమోదు చేశారు. శుక్రవారం తుది విచారణలో నేరం నిరూపణ కావడంతో నిందితుడికి రూ. 2వేల జరిమానా విధించారు.. చెల్లించని పక్షంలో రెండు నెలల జైలు శిక్ష నుభవించాలని జడ్జి స్వప్న తీర్పు చెప్పారు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

అడవిదేవులపల్లి : ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో పరిసరాల పరిశుభ్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చేసుకోవాలన్నారు. అనంతరం ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటిని పరిశీలించారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెద్దాయన మద్దుతు తెలిపి మాట్లాడారు. పీఆర్సీలో సూచించిన మేరకు కార్మికులకు కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీఓ 60 ప్రకారం కనీస వేతన అమలు చేయడంతో పాటు మల్టీ పర్పస్ పేరుతో తీసుకొచ్చిన జీవో 51ని రద్దు చేయాలని కోరారు. కార్మికులకు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాశానని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో మాట్లాడి కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాళోతు దశరథ నాయక్, మల్లు గౌతంరెడ్డి, వీరయ్య, కోటయ్య, రామాంజి, శ్రీను, సైదులు, భిక్షం తదితరులున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న తమకు ప్రభుత్వం కనీస వేతనం చెల్లించడం లేదని ఆరోపించారు. పెండింగ్ బిల్లులు, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ వంటి డిమాండ్లను పరిష్కరించాలని లేనట్లయితే ఈ నెల 10 నుంచి నిరవదిక సమ్మె చేపడుతున్నట్లు వారిని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో మధ్యాహ్న భోజన కార్మికులు షేక్ గౌసియా, సాలేహా, షమీమ్, లింగమ్మ, సోని, మట్టమ్మ, వెంకటమ్మ, గోవిందమ్మ, మల్లీశ్వరీ, సుమతి, నూర్జహాన్, లీలావతి, ధనమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పెంచిన వేతనాలు చెల్లించాలి

గుర్రంపోడు : మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేడి సైదులు కోరారు. ఈ నెల 10 నుంచి మధ్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్ల సాధనకు సమ్మెలో పాల్గొంటున్నట్లు మండల విద్యాధికారి తరి రాముకు వినతిపత్రం అందజేశారు. 10, 11, 12 తేదీల్లో టోకెన్ సమ్మె, 12 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

దేవరకొండ : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ్‌పావని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండలో నిర్వహించిన మధ్యాహ్న భోజన వర్కర్స్, ఏఐటీయూసీ డివిజన్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొన్ని నెలలుగా పెండింగ్ ఉన్న బిల్లుల రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.21వేలు వేతనంగా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జంగమ్మ, పాండురంగారావు, వెంకట్రాములు, మల్లయ్య, ధనలక్ష్మి, వెంకటయ్య, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

రెండో రోజుకు పంచాయతీ కార్మికుల సమ్మె

మిర్యాలగూడ టౌన్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద శుక్రవారం ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అహ్మద్‌ఖాన్, పరంగి రాములు, పగిడి జీడయ్య యాదవ్, ఉబ్బపల్లి కాశయ్య, గూడపూరి శ్రీనివాస్, మోహన్, సురేష్, సుధాకర్, గౌతమ్, వివేక్, భాస్కర్, నాగరాజు, సైదులు, మధు, మైముద్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. కార్మికులు చేస్తున్న సమ్మెకు వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, మారయ్య, సైదులు, లక్ష్మమ్మ, శాంతి, పాషా, కరుణాకర్, వెంకటేశ్వర్లు, నగేష్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : గ్రామ పంచాయితీల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం మండల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీఐటీయూ మండల శాఖ సంఘీభావం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఆసంఘం సీనియర్ నాయకులు సైదులు, మాజీ ఎంపీటీసీ సర్వయ్య, తెలంగాణ గిరిజన సంఘం కుర్ర శివ నాయక్, కేవీపీఎస్ నాయకులు రాంబాబు, హనుమంతు, రంగా, సైదా, సైదానాయక్ పాల్గొన్నారు.

దేవరకొండ : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. సమ్మెకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, వెంకట్రాములు, మల్లయ్య, వీరయ్య, నర్సింహ, వెంకటయ్య, శివ, అయోధ్య, లక్ష్మీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజు కొనసాగింది. కొండమల్లేపల్లి మండల కేంద్రం కార్మికులు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. గామపంచాయతీ కార్మికుల సమ్మెకు మండల కోఆప్షన్ మెంబర్ ఎంఏ.సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ సమ్మెలో కోట్ల సతీష్ ఉన్నారు.


అడవిదేవులపల్లి : సంఘీభావం ప్రకటిస్తున్న సీఐటీయూ నాయకులు


తిరుమలగిరి (సాగర్) : కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న కుర్ర శంకర్‌నాయక్


చింతపల్లిలో..

నిడమనూరు : సమస్యలను పరిస్కరించేవరకు సమ్మె విరమించేది లేదని గ్రామ పంచాయతీ కార్మికులసంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు శుక్రవారం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా మండలంలో పనులను బంద్ పెట్టారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద శిబిరం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రధానంగా 17డిమాండ్లు ఉన్నాయని, వాటిని సత్వరమే పరిస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, రాములు, పుల్లయ్య, విజయ్, నర్సింహ్మా, రాలింగయ్య, నరేష్ పాల్గొన్నారు.

పెద్దవూర : పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కార్మికులను విధుల నుంచి తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తూ విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని కార్మిక సంఘాల జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి ఊరె ప్రభాకర్ అన్నారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మట్టపల్లి అంజిరెడ్డి, వెంకటయ్య, మంగారెడ్డి, యాదమ్మ, సైదమ్మ, మధు, చెన్నారెడ్డి, కృష్ణ, ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన శుక్రవారం సంఘీబావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ.వెంకటేశ్వర్లు, ముడావత్ హరినాయక్, ఎస్‌కే అలీ పాల్గొన్నారు.

చింతపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె శుక్రవారం 2వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.శంషొద్దీన్, శ్రీకాంత్, కార్మికులు యాదయ్య, శ్రీశైలం, అంజయ్య, బిక్కమ్మ, పాల్గొన్నారు.

డిండి : గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లింగమయ్య, జోహర్‌లాల్, గణేష్, తిరుపతయ్య, పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నగదు బదిలీ చేయాలి


మాట్లాడుతున్న శ్రీనివాస్ యాదవ్

మాడుగులపల్లి : రెండో విడత గొర్రెల యూనిట్ల కోసం డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా నగదు బదిలీ చేయాలని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఊరిబండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గొర్రెల పంపిణీ ఆలస్యం అవుతుండడంతో అప్పు తెచ్చి డీడీలు చెల్లించిన వారు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగదు బదిలీకి ఆస్కారం లేకుంటే రాయలసీమ జిల్లాల గొర్రెలు కాకుండా కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి కొనుగోలు చేసి ఇవ్వాలని కోరారు. అనంతపురం, కడప జిల్లాల గొర్రెలకు ఈ ప్రాంత వాతావరణం అనుకూలంగా లేక వ్యాధుల బారినపడి చనిపోతున్నాయని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పశువైద్యశాఖ అధికారుల పర్యవేక్షణలోనే జరపాలని, వ్యవసాయశాఖ వారిని కేటాయించొద్దని కోరారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మండలాధ్యక్షుడు సైదులు యాదవ్, శంకర్, గంగరాజు, సుధీర్, వెంకన్న, వెంకన్న, వంశీ, నాగరాజు, పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


దేవరకొండ : జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు


గుర్రంపోడులో..

దేవరకొండ : ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం దేవరకొండ పట్టణంలోని రెండో వార్డులో నియోజకవర్గ అధ్యక్షుడు పోతెం సహదేవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 29ఏళ్ల నుండి సుదీర్ఘ ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఏబీసీడీ వర్గీకరణతో పాటు ఎన్నో సామాజిక అంశాలపై ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు ఆడెపు నాగార్జున, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు మారెపాక గోపాల్,ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, మండల అధ్యక్షుడు యాదగిరి, కాశయ్య, మరళిమనోహర్ ,నగేష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే అభివృద్ధి సాధ్యం

హాలియా : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉప కులాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ అనుముల మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆయన ఆవిష్కరించిన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గడుసు సైదీష్ మాదిగ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలోని చింతకుంట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున, నియోజకవర్గ అధ్యక్షుడు మారుపాక గోపాల్, వంది నాగేశ్, చేతుల ఎల్లయ్య, శ్రీనివాస్, నాగేశ్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలకేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అపంతనం ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పోలేని యాదయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మేడి సైదులు, ఈదయ్య, మామిడి పెద్దులు, పోలేని విజయ్‌కుమార్, అమరేందర్, ఎల్లమ్మ, విగ్నేష్ పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అనిల్ కుమార్ సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆధార్ కేంద్రాల్లో చేర్పులు, మార్పులు వంటి చేసుకునేందుకు ఆధార్ కేంద్రాల కోసం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు. ఆధార్ కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆధార్ కేంద్రం ద్వారా వివిధ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, వెంకటాద్రిపాలెం గ్రామ సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, నాగభూషణం, ఆధార్ కేంద్రం నిర్వహకులు రాజాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

కొండమల్లేపల్లి : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ దూదిపాల రేఖారెడ్డి సూచించారు. శుక్రవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీఓ బాలరాజురెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణాలు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులతో పాటు అదనపు గదుల నిర్మాణాలను, మన ఊరు మన బడి మన పథకాలు ద్వారా ప్రవేశపెట్టిన కార్యక్రమాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పాలన

త్రిపురారం : పల్లెల అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగుతుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో రూ. 30 లక్షల సీడీపీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధికంగా నిధులు ఇస్తుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముందుగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డికి గ్రామంలోని మహిళలు కోలాటాల నృతాలతో ఘనంగా స్వాగతం పలికారు. సర్పంచ్ జోన్నలగడ్డ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్ నాయక్, త్రిపురారం రైతు బంధు సమితి అధ్యక్షుడు అనంత రెడ్డి, సర్పంచ్‌లు చిలుక సుభాష్ రెడ్డి, రమేష్ రెడ్డి, మట్టయ్య, శ్యాం సుందర్ రెడ్డి, గోపు కోటిరెడ్డి మండల నాయకులు కార్యకర్తలు అధితరులు పాల్గోన్నారు.


సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి

మిట్ట శ్రీనివాస్ రెడ్డికి నివాళి

మండలంలోని కొణతాల పల్లి గ్రామానికి చెందిన కార్గిల్ యుద్ధ వీరుడు లాన్స్ నాయక్ మిట్ట శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి సందర్భగా గ్రామంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి గ్రామంలో మిట్ట శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి తల్లిదండులకు ఎమ్మెల్సీ శాలువా కప్పి సన్మానించారు.

మనువాదాన్ని తరిమికొట్టడమే లక్ష్యం

దేవరకొండ : మనువాదాన్ని తరిమికొట్టడమే మాదిగల లక్ష్యమని ఎమ్మార్పీఎస్–టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మార్పీఎస్–టిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం దేవరకొండ పట్టణంలోని డా.బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన ఆసంఘం జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మనువాద ముసుగులో భారత రాజ్యాంగ విధానాలను అమలు చేయకుండా వ్యవహరిస్తున్న బీజేపీ విధానాలను తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేశ్‌మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మద్దిమడుగు రవి,జిల్లా కార్యదర్శి ఎర్ర యాదగిరి, అందుగుల సైదులు, దర్శనం శివ, కొండపల్లి నాగార్జున, ఆదిరాల నగేశ్, ముదిగొండ శేఖర్, రమేశ్, రామాంజి, సైదులు, మల్లయ్య, కేశవులు పాల్గొన్నారు.


ఆవిర్భావ సభలో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

అనాథ ఆశ్రమానికి ఇటుకలు అందజేత

హాలియా : పట్టణంలోని అక్షర కిరణం మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమ గోడ నిర్మాణానికి కావాల్సిన ఇటుకలను ఏకే ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టబోయిన అనిల్‌కుమార్ శుక్రవారం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు ఆశ్రమం కల్పించి వారి ఆలనాపాలన చూస్తున్న నిర్వాహకుడు కిరణ్ అభినందనీయుడన్నారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం ఉప సర్పంచ్ తుమ్మురుగోటి రమేష్, పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు లక్ష్మి నరసింహా ఉన్నారు.

కల్లుగీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలి

హాలియా : కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం ఈనెల 10న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌగాని సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియా పట్టణంలో నిర్వహించిన కల్లుగీత కార్మికుల మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మిక సంఘం అనుముల మండల అధ్యక్షుడు కాట్నం యాదగిరిగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేములకొండ పుల్లయ్య, బొడ్డు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సైదులు గౌడ్, యాచారం సర్పంచ్ చెదురుపల్లి రాములు గౌడ్, ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య గౌడ్, వడ్డగోని వెంకన్న గౌడ్, జినుకుంట్ల శ్రీను గౌడ్, యాదయ్య గౌడ్, సైదులు గౌడ్, లింగమయ్య తదితరులు సాల్గొన్నారు.